# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

- జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.






**అంకుశం న్యూస్ పుట్టపర్తి, జూన్ 19:** ఆంధ్రప్రదేశ్‌లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఉద్యోగం కోసం వచ్చిన ఏ అవకాశాన్ని కూడా యువత వదులుకోవద్దని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపాల్టీలోని బ్రాహ్మణపల్లిలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పుట్టపర్తిలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులతో 5వ తరం యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు రానుండటం ప్రాంత అభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు మంచి వేదికలుగా నిలుస్తున్నాయని అన్నారు.చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆశయం అన్నారు. యువతీ యువకులు ఆయా వృత్తుల్లో నైపుణ్యం సాధించి మంచి ఉద్యోగం పొందాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రోజు రోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం పొందాలని పేర్కొన్నారు. యువతీ యువకులు వచ్చిన ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారి హరికృష్ణ ,కెనరా బ్యాంకు సహకారంతో నైపుణ్య శిక్షణ సంస్థ అధికారి శాంతి ,ఎంజేపి స్కూల్ ప్రిన్సిపాల్ రమాదేవి ,పలు బహుళ కంపెనీలు ,కూటమి ప్రజా ప్రతినిధులు ,కెనరా బ్యాంకు గ్రామీణ శిక్షణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పామూరు తహసిల్దార్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూన్ 19 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తహసీల్దారు గా బాధ్యతలు చేపట్టిన ఆనాటి లక్ష్మీనారాయణ ను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు శుక్రవారం తహసిల్దార్ లక్ష్మీనారాయణ ను పట్టు వస్త్రంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ బి ఎల్ ఓల ద్వారా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను సజావుగా సాగించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మండలంలో జీవనోపాధి కై వలస వెళ్లిన ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ఎస్ ఐ ఆర్ ద్వారా వలస ఓట్లపై సమగ్ర సమాచారం సేకరించాలని కోరారు. తూర్పు కోడిగుడ్లపాడు టిడిపి సీనియర్ నాయకులు దారపనేని రాజేంద్రప్రసాద్, ఉడుముల ప్రభాకర్ రెడ్డి, బూసి మౌలాలి రెడ్డి తహసిల్దార్ లక్ష్మీనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**అంకుశం న్యూస్, కదిరి, జూన్:19:** రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు ఒ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కేఎస్ షానవాజ్. శుక్రవారం లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ యొక్క జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేఎస్ షానవాజ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్టింగ్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగ షానవాజ్ మాట్లాడుతూ నీతి నిజాయతీ గల నాయకుడు రాహుల్ గాంధీని తన స్వార్థం కోసం ఆయన ఏది సంపాదించలేదని కేవలం దేశం కోసం దేశ ప్రజల కోసం మాత్రమే అయన జీవిస్తున్నారని బీజేపీ చేస్తున్న అవినీతి పరిపాలన గురించి ప్రశ్నిస్తున్న నాయకుడు రాహుల్ గాంధీని యువత, నిరుద్యోగులు,రైతులు, కార్మికులు,పేద ప్రజల తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని తెలియచెశారు. దేశ ప్రజలు ఈ దేశానికి ప్రధాని ఎలా ఉండాలంటే అది రాహుల్ గాంధీ లాగా ఉండాలని కూరుకుంటున్నారని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పట్టం అధ్యక్షుడు అల్లాబకాష్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సమీవుల్లా, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి జైనుల్లా,రామిరెడ్డి, సుజాత్ ఖాన్,నాగేంద్ర, అమ్మజాన్, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు సుహైల్,షబ్బీర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి”

- : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

- : అనంతపురం రామ్ నగర్ లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో “ప్రజా దర్బార్” నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..





**అంకుశం న్యూస్ అనంతపురం,జూన్ -19:** ప్రజల నుంచి వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలకు న్యాయం చేసి ప్రభుత్వ ప్రతిష్ఠ పెంచాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులకు ఆదేశించారులిఅనంతపురం నగరంలోని రామ్ నగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం “ప్రజా దర్బార్” కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సమస్యలపై ప్రజలు, నాయకుల నుంచి వినతి పత్రాలను మంత్రి పయ్యావుల కేశవ్ స్వీకరించారు. సమస్యలను పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

- ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ.. అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అంకుశం న్యూస్ కాకినాడ జిల్లా జూన్ 19:** పంట,మురుగు కాలువలు డీసిల్టింగ్,వీడ్ రిమూవల్ తొలగించడానికి ప్రభుత్వం రెండేళ్లుగా కృషి చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శు క్రవారం పెదపూడి మండలం పుట్టకొండలో కైకవోలు డ్రైన్ గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులు ఎమ్మెల్యే నల్లమిల్లి, గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టకొండ నుండి 9 కిలోమీటర్లు (నాలుగు వేల ఎకరాలకు ఉపయోగం) మురుగు కాలవ డీసిల్టింగు, వీడ్ రిమూవల్ కోసం రూ.19 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతుల సమస్యల కోసం మొసలి కన్నీరు కారుస్తున్న నాయకులు గత ప్రభుత్వ హయాంలో ఏమి చేశారని పలు ప్రశ్నలు సంధించారు. దాదాపు రూ.1600 కోట్లు బకాయిలు విడిచిపెడితే చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని ఆయన పేర్కొన్నారు. కమిషన్లు ఎక్కడ తీసుకుంటున్నామో నిరూపించమని ఎన్నోసార్లు డిమాండ్ చేశామని దానికి ముందుకు రాకుండా అనవసర విషయాలు మాట్లాడతారని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల, మురుగు నీటిపారుదల వ్యవస్థ ఎంత అధ్వానంగా ఉందో ధాన్యం కొనుగోలు కూడా అంత అధ్వానంగా ఉన్న పరిస్థితి చూసామని ఎమ్మెల్యే చెప్పారు. రైతాంగం మేలు,ప్రయోజనం కోసం కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యేగా నియోజవర్గ రైతాంగ సమస్యల ప్రయోజనం కోసం నేను ఉన్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బైక్ దొంగలను పట్టుకున్న అనపర్తి పోలీసులు, అభినందించిన డిఎస్పి బి విద్య





**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 19:** ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అనపర్తి ఐ ఎల్ టి డి సెంటర్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి బి విద్య మాట్లాడుతూ ఐ ఎల్ టిడీ జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనం చోరీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు రాజమహేంద్రవరం రామదాసు పేట, త్రీ టౌన్ పరిధికి చెందిన దుప్పాడ అనిల్ కుమార్ (బూస్ట్),అనపర్తికి చెందిన బహదూర్ బబ్లు,మరో మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.వీరు ముగ్గురు కూడా చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. అనిల్ కుమార్ పై 16 కేసులు నమోదై ఉన్నాయని,వీరు ముగ్గురు ఒప్పుకున్న 10 దొంగతనాల్లో సుమారు రూ.7 లక్షల విలువచేసే 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని డిఎస్పి బి విద్య చెప్పారు. అనపర్తి, రాజానగరం, కిర్లంపూడి, పెద్దాపురం ,గోకవరం, గండేపల్లి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ దొంగతనాలు చేసినట్టు నిందితులు ఒప్పుకున్నారని ఆమె అన్నారు.ఈ కేసులో మొదటి ముద్దాయి అనిల్ కుమార్ పై రౌడీషీట్ ఓపెన్ చేసి రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు. నిందితుల అరెస్టు చూపించి రిమాండ్ కు పంపడం జరుగుతుందని డిఎస్పీ చెప్పారు.ఈ సందర్భంగా అనపర్తి సిఐ సుమంత్,ఎస్ఐ వినయ్ ప్రతాప్, క్రైమ్ టీం పోలీసులు శివ, త్రిమూర్తులను డిఎస్పీ బి విద్య ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్డిటి వ్యవస్థాపకులు డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ నేటి యువతకు ఆదర్శం

- 17 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రజాసంఘాలు



**అంకుశం న్యూస్ ఉరవకొండ జూన్ 19 :** పేదల పెన్నిధి ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జీవితము నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉరవకొండలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఆర్డిటి వ్యవస్థాపకులు డాక్టర్ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 17 వర్ధంతిని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మీనుగ. గోపాల్,మాజీ ఎంపీపీ తిప్పయ్య,జగదీష్,అబ్బాస్ తదితరులు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు ఆర్ డి టి సంస్థను స్థాపించి పేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి సేవ కార్యక్రమాలను చేసి ప్రజల స్థితిగతులను వారి కుటుంబ స్థితి గతులను జీవన ప్రమాణాలను మెరుగుపరచిన మహనీయులు ఆర్డిటి ఫాదర్ ఫెర్రర్ అన్నారు. మన మధ్య భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన ధ్రువతార అని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆనందరాజు, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ చకారి రవి ,సిపిఐ చిన్నరాయుడు, చికలగురికి మరెన్న, రామాంజనేయులు, గంగాధర్ ,మోపిడి వన్నూరు స్వామి,కోనాపురం ఎర్రిస్వామి,చిన్నమస్టూరు ఎర్రిస్వామి,ఆమిద్యాల నారాయణస్వామి, ఆనంద్ కుమార్, లత్తవరం చంద్రశేఖర్, పోలేరి,కాంగ్రెస్ నాయకులు సోనియా సీన,అబ్బాస్,చీకలగురికి చంద్ర,చెట్ల రాముడు,షేక్షాని పల్లి, రమేష్,నేరమెట్ల సుంకన్న,రాకెట్ల శ్రీరాములు,వెలగొండ ఓబయ్య మోపిడి తిప్పేస్వామి,ప్యాపిలి బీమా, కృష్ణ,తట్రకల్ జాన్,నింబగల్ పెన్నయ్య,సుంకన్న,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల సంరక్షణలో హంపాపురం ఆదర్శం
## చెరువు పూడికతీత పనుల్లో ప్రజా భాగస్వామ్యం



**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 19 :**జలమే జీవనాధారం.. నీటి వనరులను కాపాడుకోవడం మనందరి బాధ్యత” అని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా, హంపాపురం గ్రామంలో ‘జలధార–జలహారతి’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చెరువులో చేపట్టిన పూడికతీత పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. , “చెరువులు మన ఊరి సంపద. వీటిని భావితరాల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉందన్నారు. హంపాపురం ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, ఎస్.హెచ్.జి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం చెరువు పూడికతీతతో పాటు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి బాటను సుగమం చేశారు. చెరువులో తీసిన సారవంతమైన మట్టిని ట్రాక్టర్ల ద్వారా స్వచ్ఛందంగా తరలించి, రోడ్డులోని గుంతలను పూడ్చడం ద్వారా కూలీలకు, రైతులకు రవాణా ఇబ్బందులు లేకుండా చేశారు. అంతేకాకుండా, ఈ మట్టిని తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా భూసారాన్ని పెంచుకునే దిశగా రైతులు అడుగులు వేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అచ్యుతానంద బాబు, ఏపీఓ సావిత్రి, పి.డి.ఓ సూరిబాబు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరా, నంబూరి మధు, వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర, నంబూరి నాగరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా: మరువకొమ్మ కాలనీలో నోటు పుస్తకాల పంపిణీ



**రాప్తాడు అంకుశం న్యూస్ జూన్ 19:** విద్యార్థుల విద్యాభివృద్ధికి జనసేన పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, చదువుతోనే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమని ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ఉద్ఘాటించారు. జనసేన వీర మహిళ, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, వాల్మీకి సంఘం అనంతపురం నగర అధ్యక్షురాలు బోయ మంజుల ఆధ్వర్యంలో నగరంలోని 28వ వార్డు మరువకొమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీసీ వరుణ్ తన చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని అందజేశారు. అనంతరం వరుణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, ఊరికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. సేవా భావంతో విద్యార్థులకు అండగా నిలుస్తున్న బోయ మంజులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర అధ్యక్షుడు పొదిలి బాబూరావు, దూదేకుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హుస్సేన్, మేనేజర్ శేఖర్, జనసేన నేతలు తేజరాయల్, వీర మహిళలు శైలజ, శరణ్య, టీడీపీ నాయకులు బాబాజీ, జైబున్నీ, అల్లాబకాష్, బోయ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కు ఘనంగా నివాళులు!

- అనాధ ఆశ్రమం లో 17 వ వర్ధంతి వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19:** ఆర్. డి. టి. వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17 వ వర్ధంతి సందర్భంగా ఒంటి కొండ గ్రామానికి చెందిన ఆర్. డి. టి. సేవకులు ఎమ్. రామాంజనేయులు ఆధ్వర్యంలో గొట్లూరు అనాధ ఆశ్రమం లో జరిగిన సంతాప సభ కార్యక్రమం లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందించు సహాయం అందించు అన్న సందేశం కింద ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో ఉదయం అల్పాహారం అందజేసి,, బియ్యం ప్యాకెట్ సాయం చేశారు.ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 17 వ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు.ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఆర్. డి. టి.సేవలు ప్రపంచంలో ఆదర్శం అన్నారు.ఆశ్రమం ఫౌండర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్. పి. చంద్ర తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కు ఘనంగా నివాళులు అర్పించారు

# విత్తన సాగు ప్రదర్శన లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూన్ 19:** పరిస్థితులను తట్టుకుని రైతులు స్థిరమైన దిగుబడులు సాధించడానికి 'పెలిటైజ్డ్ PMDS (Pre-Monsoon Dry Sowing) మోడల్ ఒక అద్భుతమైన పరిష్కారమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండలం, బసంపల్లి గ్రామంలోని రైతు సి. శ్రీనివాసులు గారి 5 ఎకరాల పొలంలో నిర్వహించిన పెలిటైజ్డ్ PMDS సోయింగ్ డెమో (సాగు ప్రదర్శన) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. CT&IO మరియు ఇూవీ శ్రీ లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు స్వయంగా పాల్గొని, విత్తన గుళికలను తయారు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లోనూ ఈ వినూత్న పద్ధతి ద్వారా విత్తనాలు మొలకెత్తి, పంటలు చేతికి వస్తాయని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఆముదం, అనుములు, కందులు, సజ్జలు, అలసందలు, గోరుచిక్కుడు వంటి ప్రధాన పంటలతో పాటు దాదాపు 25



రకాల బయోడైవర్సిటీ విత్తనాలను ఉపయోగించారు. మొదట విత్తనాలను 'బీజామృతం'తో శుద్ధి చేశారు. శుద్ధి చేసిన విత్తనాలకు బంకమట్టి, ఘన జీవామృతం, మరియు బూడిదను కలిపి విత్తన గుళికలుగా (Pellets) తయారు చేశారు. ఈ విధంగా సిద్ధం చేసిన విత్తన గుళికలను ఘన జీవామృతంతో కలిపి పొలంలో విత్తడం జరిగింది. దఈ



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నారాయణ నాయక్, ADA లక్ష్మ నాయక్, AO మురళీ, తహశీల్దార్ సురేష్ కుమార్, మరియు MPDO బాలకృష్ణుడు మరియు స్థానిక ఆర్ఎస్కె సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ చెన్నేకొత్తపల్లి, బత్తలపల్లి మండలాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదల పెన్నిధి ఫెర్రర్ అనంతలో ఘనంగా ఫెర్రర్ వర్ధంతి వేడుకలు

– మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ఆర్డిటి డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 19:** గత 55 సంవత్సరాలకు పైగా కరువు నీళ్లలో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆర్డిటి వ్యవస్థను స్థాపించి ఫెర్రర్ పేద ప్రజల గుండెల్లో ఉన్నారనిఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ పేదల పెన్నిగని నిత్యం పేదల కోసమే తప్పించారని పేదల సంక్షేమ లక్ష్యంగా పనిచేశారని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరిఆర్డిటి డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు అనంతపురంలో శుక్రవారం ఉదయం వైకుంఠం ప్రభాకర్ చౌదరి నాయకత్వంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాల నాయకులు ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ జిల్లాకు చేసిన సేవలు జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని ముఖ్యంగా హాస్పిటల్స్ బత్తలపల్లి కళ్యాణదుర్గం ఇతర విద్యారంగం వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు ఆయన స్థాపించిన సంస్థలు జిల్లాకు వరం లాంటివని వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు ఆర్డిటి సమస్త జిల్లాలో ఉండడం జిల్లా ప్రజలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా మొదట



ఆర్డిటి వైపు చూస్తారని అటువంటి సమస్త ఫెర్రర్ కుమారుడు మంచు ఫెర్రర్ నాయకత్వంలో మరింత ముందుకు పోవాలని మరింత పేద ప్రజలకు సేవ చేయాలని ఆర్డిటికీ అన్ని విధాలుగా అండగా ఉంటామని వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారుఅనంతపురం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఫాదర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు వర్ధంతి సందర్భంగా అనంతపురం నగరంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు కుల సంఘాలు రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని వర్గాలప్రజలు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉదయమే ఫాదర్ విగ్రహం దగ్గరికి చేరుకొని పూలమాలవేసి నివాళులర్పించారు

పేద ప్రజల అభివృద్ధి,సామాజిక చైతన్య మార్పు కోసం తుది వరకు సేవలందించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేద ప్రజల



గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయారు. ఫాదర్ ఫెర్రర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్న ఆర్డీటీ చైర్మన్ డాక్టర్ హరి నారాయణ,ఫాదర్ విన్సెంట్ పెర్రర్ స్మారక కమిటీ అధ్యక్షులు హెచ్ నాగ లింగయ్య,ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి,తోట నాగరాజు, నానీల నాగేంద్ర తదితరులు...

# రైతులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి జూన్ 30న "ఛలో విజయవాడ"

– ధర్నా చౌక్, విజయవాడ

– "రైతు లోకమా... మేలుకో! నీ హక్కులై పోరాడు"

**అంకుశం, రాయదుర్గం ,జూన్:19:** గత రెండేళ్లుగా రాష్ట్రంలో రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీలు అటకెక్కాయి. కనీస మద్దతు ధర లేదు, సిండికేట్ మార్కెట్లతో రైతులు నష్టపోతున్నారు. అప్పుల బాధతో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పథకాలు అందడం లేదు. పాలకుల కళ్లు తెరిపించేందుకు జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయదుర్గం సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనంతపురం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ రుణ మాఫీ తెలంగాణ తరహాలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలి. మద్దతు ధర స్వామినాథన్ సూత్రం



జ2౦50% ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధ మద్దతు ధర. పొగాకు కిలో రూ. 360-450, మామిడి టన్ను రూ. 18-25 వేలు, జీడి బస్తా రూ. 16 వేలు చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బకాయిలు విడుదల అన్నదాత సుఖీభవ బకాయిలు రూ. 10,716 కోట్లు, కౌలు రైతుల బకాయిలు రూ. 3,200 కోట్లు, పంటల బీమా బకాయిలు రూ. 4,400 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ రూ. 1,200 కోట్లు, వడ్డీ రాయితీ రూ. 500 కోట్లు తక్షణమే చెల్లించాలి. కౌలు రైతులు ఎలాంటి హామీ లేకుండా రూ. 2 లక్షల వరకు రుణాలు, జజ= కార్డులు వెంటనే జారీ చేయాలి. సాగు ఖర్చులు ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు తగ్గించి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచాలి.

అక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ. 1.50, 50౦ రైతులకు రూ. 10 వేల ఫించన్, ఆత్మహత్య రైతు



కుటుంబాలకు రూ. 7 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉద్యాన నష్టపరిహారం ఎకరాకు రూ. 5 లక్షలు. కూటమి ప్రభుత్వ ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సమరభేరి మోగిద్దాం. జూన్ 30న వేలాదిగా తరలివచ్చి విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చూ×ఖూ ఆంధ్రప్రదేశ్ రైతులు కౌలు రైతులకు పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున. సహాయక కార్యదర్శి గౌస్ పీరా. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు. తిప్పేస్వామి. రవీంద్రనాథ్ నజప్పా. కృష్ణ. సదాశివరెడ్డి. ఈరన్న. తిమ్మరాజులు విద్యార్థి యువజన సంఘాల నాయకులు అంజి కోట్రేష్ రాజు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి,ఎమ్మెల్యే నల్లమిల్లి

**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 19:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు వారాలపాటు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం పిజిఆర్ఎస్ లో భాగంగా అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జెసి వై మేఘా స్వరూప్ తో కలిసి కలెక్టర్ కీర్తి చేకూరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..84 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లాలో తొలిసారిగా కొవ్వూరు నియోజకవర్గం లో ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహించగా రెండో కార్యక్రమాన్ని అనపర్తి నియోజకవర్గం లో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఇంకా మూడు శుక్రవారాలు ఇదే నియోజకవర్గంలో ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ, తాగునీరు, పెన్షన్లు, మౌలిక సదుపాయాలు తదితర సంస్థలపై వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపిస్తామని, పరిష్కారం అంశాలపై కూడా కారణాలను స్పష్టంగా తెలియజేస్తామని కలెక్టర్ కీర్తి చేకూరి చెప్పారు.



ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే అధికారులు వచ్చి అర్జీలు స్వీకరించడం, అక్కడికక్కడే పరిష్కార మార్గాలపై చర్యలు ప్రారంభించడం ప్రత్యేక పి జి ఆర్ ఎస్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనపర్తి,బిక్కవోలు, రంగంపేట మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాలుగు వరాలపాటు జరిగే పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజలకు జవాబుదారి తనంతో కూడిన సేవలు అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.కాగా కాపవరం కు చెందిన మరక అశోక్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, రంగంపేట కు చెందిన దూబాసి వరప్రసాద్ ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత, ధరణి కోటకు చెందిన మందనక్క నళిని ప్రియ వితంతు పెన్షన్,వడిశలేరుకు చెందిన కృష్ణ లూబ్లీ కెంట్స్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న పొగ,దుర్వాసన వలన ఇబ్బందులు, అనపర్తి చెందిన నీలం కీర్తన ఒంటరి మహిళ పెన్షన్ కోసం అర్జీలు సమర్పించగా సంబంధిత అధికారులకు పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్డీవో ఆర్ శివరాముడు, తహసిల్దార్లు అనిల్ కుమార్, పాపారావు, రమాదేవి, ఎంపీడీవోలు మండ రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, సాయిబాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో 22-ఏ నిషేధిత జాబితా నుంచి విముక్తి

– 250కుటుంబాలకు మేలు చేకూర్చేలా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు

– పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పరిటాల శ్రీరామ్







**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19:** ముదిగుబ్బ మండల కేంద్రంలో 250 కుటుంబాలకు గత కొన్నేళ్లుగా ఉన్న సమస్యకు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో పరిష్కారం లభించింది. గుంజేపల్లి పొలంలోని సర్వే నెంబర్ 905-ఏలోని 3ఎకరాలను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం రోజున ఒక నెల-ఒక నియోజకవర్గం- నాలుగు సందర్శనలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో కొండయ్య, ధర్మవరం ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులకు వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిషేధిత జాబితాలో ఉన్న స్థలానికి విముక్తి కల్పిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో సుమారు 250మంది 3.28 ఎకరాల స్థలంలో గత కొన్నేళ్లుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే 22-ఏ జాబితాలో ఉండటంతో ఎలాంటి క్రయ విక్రయాలు జరగడం లేదు. దీంతో 250మంది బాధితులు, పరిటాల శ్రీరామ్ సహకారంతో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఆ 3.28 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిపై బాధితులు, పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించడం, రెవెన్యూ శాఖలో పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు' కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడడం, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రజల ఫిర్యాదుల పరిష్కార సేవలను వారి ఇంటి వద్దకే చేర్చడం వంటి వాటిని ఈ కార్యక్రమం ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు పలు సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వీటి పరిష్కారం కోసం ఎన్ని కార్యక్రమాలు నిర్వహించినా త్వరితగతిన పరిష్కారం లభించడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం తాజాగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం, కోర్టు వివాదాలను తగ్గించడం, ప్రభుత్వ పరిపాలనపై పౌరుల్లో నమ్మకాన్ని పెంచే విధంగా చేస్తోందన్నారు. అదేవిదంగా ముదిగుబ్బ ప్రజలు నీటి సమస్యను పరిటాల శ్రీరామ్ గారి దృష్టికి తీసుకుపోగా అక్కడే వున్న ముదిగుబ్బ ఎంపీడీఓ మరియు = ఔ ా ఇంజనీర్ కు ముదిగుబ్బలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించదుమైనది.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది..

– హాజరైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ భరత్ పయ్యావుల కేశవ్ విప్ కాల్వ శ్రీనివాసులు అనంతపురం టీడీపీ జిల్లాపి అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 19:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రం వినాశనం నుంచి వికాసం వైపు పయనిస్తోందని జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి టిజి భరత్ , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ , జిల్లా ఎస్పీ జగదీష్ , ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ,ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్ , గుమ్మనూరు జయరాం , బండారు శ్రావణి , తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి , జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, అహుడా చైర్మెన్ టీసీ వరుణ్ గారు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ గారు మరియు కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ పూల నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూ, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అనుభవం కీలకమైందన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు అందించడం, పేదల కోసం అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, వృద్ధులకు దేశంలోనే అత్యధిక పింఛన్లు ఇవ్వడం, సూపర్ సిక్స్ హామీల అమలు వంటి చర్యలు ప్రజల విశ్వాసాన్ని బలపరిచాయని చెప్పారు. అదేవిధంగా ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టు, జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే అభివృద్ధి, పోర్టుల విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి బలమైన మౌలిక వసతులు కల్పిస్తున్నాయన్నారు. పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, ఉజ్వల యోజన వంటి కేంద్ర పథకాలు రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో రాష్ట్రం వేగంగా ఎదుగుతోందని, కేవలం సీబీఎన్ బ్రాండ్ పై ఉన్న విశ్వాసంతోనే భారీ కంపెనీలు పెట్టుబడులకు ముందుకొస్తున్నాయని తెలిపారు. విశాఖలో అంతర్జాతీయ సంస్థలు, ఉమ్మడి అనంతపురం జిల్లాలో రక్షణ రంగ పరిశ్రమలు స్థాపనకు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈ రెండేళ్లలోనే భారీ స్థాయిలో పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగ అవకాశాలు రాష్ట్రానికి వచ్చాయని పూల నాగరాజు గారు తెలిపారు. వ్యవసాయ రంగంలో హంద్రీనీవా కాలువ విస్తరణ వంటి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమ రైతులకు సాగునీటి భద్రత కల్పించామని, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు కట్టుబడి ఉందని, వచ్చే మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని పూల నాగరాజు స్పష్టం చేశారు.